ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ముత్యాలరావు, తిరుపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏఐటీయూసీ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ముత్యాలరావు, టి.తిరువతి రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏఐటీయూసీ 15వ జిల్లా మహాసభల్లో భాగంగా రాష్ట్ర కార్యదర్శి పదాల రమణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గౌరవాధ్యక్షులుగా సి.హెచ్.గోవిందరావు, కె.అప్పలరాజు, డి.కిరణ్, పి.సత్యం, ఉపాధ్యక్షులు బి.శేషు, వై.సూర్య నారాయణ, సహాయ కార్యదర్శులుగా బి.అప్పలరాజు, కె.శ్రీనివాస్‌లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా లబ్బ రాజు, పార్థసారధి, దుర్గా రావు, ఎర్రయ్య, ఆర్.సూర్య నారాయణ, షేక్ భాను, సరిత, జగదీశ్వరి, వాసు, సురేష్, దుర్గా ప్రసాద్, హైమావతి, గౌరిశ్వర్, ప్రమీల, ఆదిలక్ష్మి, సావిత్రి, రామకృష్ణ తదితరులు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శు లు మాట్లాడుతూ కార్మిక రంగ సమస్యల పరిష్కారానికి మరింత పోరాడుతామని, యూనియన్ బలోపేతంకి మరింత శ్రమిస్తామన్నారు.

ప్రముఖ కాంట్రాక్టర్ పాగిరి అర్జున వితరణ

విశాలాంధ్ర - కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ కోసమై ప్రముఖ కాంట్రాక్టర్ పాగిరి అర్జునరావు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. పాఠశాలలోని 129 మంది విద్యార్థులకు 10 రోజులకు సరిపడా బిస్కెట్ ప్యాకెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు తమ అభినందనలను తెలిపారు.

కార్మిక హక్కుల జోలికొస్తే సహించేది లేదు

- హక్కుల రక్షణకై పోరాటం ఉధృతం
- ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి పదాల రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కార్మికుల హక్కుల జోలికొస్తే సహించేది లేదని హక్కులు రక్షించబడాలంటే పోరాటాలు ఉధృతం చేయాల్సిందేనని ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి పదాల రమణ అన్నారు. ఏఐటీయుసీ 15వ మహాసభల రెండో రోజు స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత జతి విముక్తి కోసం, అనేక కార్మికుల చట్టాల కోసం ఏఐటీయుసీ పెద్దఎత్తున ఉధ్యమాలు చేసి సాధించుకున్నామన్నారు. ఎందరో మహానీయుల త్యాగాలతో పులకించిన జెండా ఎర్ర జెండా అని అన్నారు. 29 కార్మిక చట్టాలు 4గు లేబర్ కోడ్‌లు మార్చడం మోడీ దుర్మార్గ పాలనకు నిదర్శమన్నారు. పని గంటలు పెంపుదల, చేయడం అన్యాయమన్నారు. నేటికీ ఎందరో కార్మికులు రెండు పూటలా తినేందుకు కూడా లేని దుర్భర పరిస్థితిలో ఉన్నారంటే పాలకుల నిర్లక్ష్య దోరణికి అద్దపడుతుందన్నారు. హక్కులు రక్షించుకోవడం కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మిక హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయుసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ముత్యాలరావు, జిల్లా కార్యదర్శిగా టి.తిరువతిరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు గౌరవాధ్యక్షులుగా చిక్కాల గోవిందరావు, ఉపాధ్యక్షులుగా కె.అప్పలరాజు, డి.కిరణ్, బి.సత్యం, జాయింట్ కార్యదర్శులుగా బి.శేషు, వై.సూర్య నారాయణ, బి.అప్పలరాజు, కె.శ్రీనివాసులతోపాటు కార్యవర్గ సభ్యులుగా లబ్బరాజు, పార్థసారధి, దుర్గారావు, ఎర్రయ్య, ఆర్.సూర్యనారాయణ, పి.భాను, సరిత, జగదీశ్వరి, వాసు, సురేష్, దుర్గా ప్రసాద్, హైమావతి, గౌరీశ్వరి, ప్రమీల, ఆదిలక్ష్మి, సావిత్రి, రామకృష్ణ తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మూల తాతయ్య మాస్టారు అన్నారు. మండలంలోని స్థానిక అమ్మ ఒడి పాఠశాలలో గణిత దినోత్సవ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసరావు అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గణితం అవసరమని, వాటి ఆవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. గణిత శాస్త్రములు ఎన్నో ఫార్ములను కొనుగున్నారన్నారు. గణితంలో 3900 సమస్యలకు సులభతరమైన పరిష్కారాలను కనుగొన్నారని విద్యార్థులకు వివరించారు. అనంతరం స్కూల్లో విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ప్రాజెక్టు నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. గణిత ప్రాజెక్ట్ లో విజేతులుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు తాతారావు, కరస్పాండెంట్ శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్, ఇంచార్జ్ పుష్పలత, గణిత ఉపాధ్యాయులు ప్రసాద్, దుర్గారాణి తదితరి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం మనిషి సుబ్బారావు పాణిగ్రాహి

పెన్నూ, గన్ను పట్టిన సాహసి
శతాబ్దం గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు పదిలం
వర్ధంతి సంస్మరణ సభలో కొనియాడిన వక్తలు

విశాలాంధ్ర - కాశీబుగ్గ: సుబ్బారావు పాణిగ్రాహి ఆశయాలను కొనసాగిద్దాం, ఆ లక్ష్యాలు మనల్ని పోరుబాట వైపు నడిపిస్తున్నాయని అరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవెల్లి కృష్ణ అన్నారు. బొడ్డపాడులో సోమవారం పాణిగ్రాహి సంస్మరణ సభ ప్రజా కళా మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఆ సభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని సుబ్బారావు బంధు మిత్రులచే చేయించారు. ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నీలకంతు అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా కృష్ణ మాట్లాడుతూ కళ కళ కోసం కాదని, ప్రజల కోసమనే ధ్యేయంతో అక్షర స్నేహంతోపాటు ఆయుధానికి సన్నిహితుడై ప్రజా పోరు చేసిన మహెూన్నత వ్యక్తంటూ కొనియాడారు. ప్రజా కళామండలి రాష్ట్ర కార్యదర్శి జే.కోటీశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి జనం మంచి కోసం ముందు కురికిన వ్యక్తి పాణిగ్రాహీ అని అన్నారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ కృష్ణారావు మాట్లాడుతూ ఆయన పాటలు పాటగానే కాకుండా ఆ పాట పల్లవులు జనం నాలుకలుపై నినాదాలుగా ప్రతిధ్వ నించాయని పలు ఉదాహరణలు ఉటంకించారు. ఆయన రాసిన జై భారత జనని, నమో పతితపావని పాట దేశ భక్తి గేయంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరపురం ప్రజా కళామండలి కార్యదర్శి చంద్రన్న, మహిళా నేత కుసుమ, ఉపాధ్యాయ సంఘ నేతలు కోత ధర్మారావు, మిస్కా కృష్ణయ్యలు మాట్లాడారు. అమ్మ రామక ృష? ప్రదర్శిచిన కాటి సీను మనసులను కదిలించింది. బహుజన కళామండలి, జన సాంస్ర ృతిక మండలి, ప్రజా నాట్య మండలి, ప్రజా కళామండలి కళాకారులు జన సాహిత్యానికి సంబంధించిన పాటలు పాడి న ృత్యం చేశారు.

మత్తు రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పాతపట్నం/కొత్తూరు: పాతపట్నంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో. బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

పాతపట్నంలో అచ్చుతాపురం నుండి కోర్ట్ కూడలి వరకు భారీ అభ్యుదయ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డిఎస్పి ఎల్ లక్ష్మణరావు, పాతపట్నం, కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

ఇస్కఫ్-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ (ఇస్కఫ్) సంస్థ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డిల చేతుల మీదుగా జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇస్కఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం డీఆర్వో ఎస్.వి.లక్ష్మణ మూర్తి, శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష, శ్రీకాకుళం డీఎస్పీ సి.హెచ్.వివేకానంద, టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, డీడీ, సాంఘిక సంక్షేమశాఖ డి.మధు సూదనరావు, ఇస్కఫ్ రాష్ట్ర సంఘం సభ్యులు ఎం.వి. మల్లేశ్వరరావు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు సీపాన రామా రావు, జిల్లా కార్యదర్శి నాగభూషణరావు, అధికారులు, ఇస్కఫ్ జిల్లా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర- సోంపేట: కంచిలి మండలం కుతుమ గ్రామపంచాయతీలో పలు అభివ ృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సోమవారం శంకుస్థాపనలు చేశారు. సుమర్ కోటి రూపాయలు పైగా నిధులతో పలు రోడ్ల నిర్మాణానికి చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివ ృద్ధి ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపడుతూ గ్రామాలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకం లేకుండా క ృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండల టిడిపి అధ్యక్షులు మాదిన రామారావు, సీనియర్ నాయకులు జీకే నాయుడు, ఏంసి చైర్ పర్సన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ర్యాలీలో ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది."జీవితం చాలా విలువైనదని, డ్రగ్స్ బారిన పడకండి నో డ్రగ్స్ " అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో అచ్యుతాపురం నుండి పాతపట్నం కోర్టు కూడలి వరకు నిర్వహించిన భారీ సైకిల్ ర్యాలీలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్)సోమవారం పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ ఎల్.లక్ష్మణరావు, పాతపట్నం కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్స్, పాతపట్నం కొత్తూరు సబ్ ఇన్స్పెక్టర్లు, ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంతబొమ్మాళి మోడల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న, డాక్టర్ అంగూరు రామారావు పూలమాలలు వేశారు. గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటామని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో గణిత ప్రతిజ్ఞ చేయించారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణితావదానము, గణితంపై క్విజ్, శ్రీనివాసరామానుజన్‌పై వక్తృత్వము, వ్యాసరచన నిర్వహించారు. ఈ పోటీలో 315మంది విద్యార్థులు పాల్గొన్నారు. గణితఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు గణితం గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, బి.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీత సాగరం ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర -సోంపేట: సోంపేట పట్టణం శ్రీశైలం వీధి సమీపంలో సీత సాగరం చెరువు ఆక్రమణలకు గురవుతుందని ఇటువంటి ఆక్రమణలు తొలగించి సాగునీటి వనరులు కాపాడాలని సీనియర్ వైసీపీ నేత ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో తహసిల్దార్ బి అప్పల స్వామికి ఫిర్యాదు చేశారు. కొంతమంది వ్యక్తులు విశాలమైన చెరువుగట్టును ఆక్రమించేందుకు గట్టుపై ఉన్న రాళ్లు ఇసుక వంటి మెటీరియల్ కూడా చెరువులో కప్పేసి చెరువును చదును చేయడం గమనించాలని కోరారు. సమీప రైతులకు పంట పొలాలకు ఈ చెరువు నీరు ఎంతో ఉపయోగకరమని గుర్తు చేశారు. చట్ట ప్రకారం ఇటువంటి చెరువులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. వెంటనే చెరువును పరిశీలించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గణితశాస్త్రం విజ్ఞానదాయకమైనది

విశాలాంధ్ర-రణస్థలం: గణితశాస్త్రంలో ఉండే విజ్ఞాన దాయకమైన విజ్ఞానంను ఆస్వాదించడమే గణిత అవధానం అని గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. సోమవారం రణస్థలంలోని ఐరిస్ సాకల్య స్కూల్ డైరెక్టర్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన 279వ గణిత దశావధానం కార్యక్రమం ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమంనకు బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ హాజరై గణితంలో వివిధ 10 అంశాలైన ఘన మూలాలు, సమస్యా పూరణము, పంచమ మూలాలు, మనో సంకలనము, దత్త భిన్నాంకం, వారగణన, దత్తాంకం, వ్యస్థాంకం, వర్గాల భేదం, సరస ప్రసంగం మొదలగు అంశాలపైన విద్యార్థులు పృచ్ఛకులుగా అడిగిన ప్రశ్నలకు అవధాని క్షణాల్లో సమాధానాలు చెప్పడమే కాకుండా, చివరలో చేసిన ధారణలో మొత్తం అన్ని ప్రశ్న జవాబులు గుర్తు పెట్టుకొని తిరిగి చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా అవధాని మద్దు తిరుపతిరావు మాష్టర్‌ను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో గణిత అవధానం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాలలో సోమవారం గణిత అవధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త, శ్రీనివాస్ రామానుజన్ జయంతి సంధర్భంగా నిర్వహించిన ఈ గణిత అవధానంలో పాఠశాలకు చెందిన విధ్యార్థినీ, విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రిటైర్డ్ ఎంఈఓ, బంకుపల్లి చంద్రశేఖరం మాట్లాడుతూ

విధ్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి అవధానం ఉపయోగపడతా యన్నారు. గణిత ఉపాధ్యాయురాలు, శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గణిత అవధానం సంఖ్యలతో ఆటలు, వర్గాలు, క్యాలండర్‌పై సమస్యలు, రెండు సంఖ్యల గుణకారం, డైస్ కోడ్స్, గణిత పట్టికలు, సరస ప్రసంగం, మనసులో మాట ప్రశ్నలుపై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్రం, విశాఖపట్నం అధికారులు, కె.ఏ.వి.కృష్ణమా చార్యులు, డి.రమణమూర్తి, పాఠశాల ప్రబంధకారిని కమిటీ అధ్యక్షులు, నానాజీ గాడ్గే, కరస్పాండెంట్, డా.సురేష్‌కుమార్, విశ్రాంత ఇంజనీర్, కె.వైకుంఠరావు, ప్రబంధకారిణి, పాఠశాల సిబ్బంది, విధ్యార్థులు, పొట్నూరు నవనీత్, మద్దు తిరుపతిరావు, ప్రధాన ఆచార్య, ఢిల్లేశ్వరరావు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

జాడుపూడి-బోరివంక రోడ్డు

- జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు జాడుపూడి-బోరివంక (జేబీ రోడ్) 6 కిలోమీటర్ల రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఐదేళ్లకు పైగా నిలిచిపోయిన ఈ పనులు మొదలవడంతో జాడుపూడి, ఆర్.బెలగాం, దూగానపుట్టుగ, బి. గొనపపుట్టుగ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, జెడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌల్లో (రంగా),కూటమి నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఓ జ్యోతిలక్ష్మి,బెలగాం పంచాయతీ అధ్యక్షులు జి.ధర్మారావు, కూటమి నాయకులు మోహనరావు,కేశవరావు, దుర్యోధన, కృష్ణారావు, భూనమల, సునీల్, దివాకర్,హేమాచలపతి, సాగర్, సిసింద్రీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ బాధితులకు అండగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఉద్యోగ నియామకాలను సత్వరమే పూర్తి చేసి వారికి భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి కలెక్టర్ ఈ సమావేశంలో గత అక్టోబరు నెలలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించారు. బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 2017 నుంచి 2025 వరకు జిల్లాలో నమోదైన 12 హత్యా కేసుల్లో, బాధిత కుటుంబ సభ్యుల విద్యార్హతలను బట్టి 12 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఆయన వివరించారు. భూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. తదుపరి సమావేశం నాటికి ప్రస్తుత నిర్ణయాలపై తీసుకున్న చర్యల నివేదికను సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో పలు కేసులు దర్యాప్తులో ఉన్నాయని, వాటిని వేగంగా పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, పలాస ఆర్డీఓ వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు గెదెల రమణమూర్తి, దాసరి తిరుమలరావు మాదిగ, దండాసి రాంబాబు, తోట రాములు, కళింగపట్నం అప్పన్న, సత్యనారాయణరాజు, సిర్ల ప్రభాకరరావు, దాలయ్య తదితరులు హాజరయ్యారు.

రహదారిపైనే మురికి నీరు

- అనారోగ్యానికి గురవుతున్న వీధివాసులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక చాకిపల్లి గ్రామంలో వంగ వీధిలో సిసి రహదారి పైనే ఇంటిలో వాడిన వ్యర్థాల మురికినీరు చేరి దుర్వాసన వెదజల్లుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయతీ సెక్రెటరీ నీ వీధివాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ సమస్యపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మురికి నీరు సమస్యపై ఎన్నో రోజుల నుండి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని ఏ ఒక్కరూ తమ బాధని పట్టించు కోవడం లేదని అన్నారు. ఇంటిలో వాడిన వ్యర్థ పదార్థాలు మురుకి నీరు రహదారిపైకి వస్తు స్థానిక వీధివాసులకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని దీంతో ఇటీవల చాలామంది అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలిపారు. సాయంత్రమైతే వీధిలో విపరీతమైన దోమలు క్రిమి కీటకాలతో భయాందోళన చెందుతూ విష జ్వరాలకు దారితీస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై స్పందించి సమస్య పరిష్కరిస్తారని వీధివాసులు రాజు ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రతిభా పరీక్షలో విజేతలు వీరే...

విశాలాంధ్ర-నందిగాం: స్థానిక బోస్టన్ డిస్కవరీ స్కూల్లో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో 4 నుంచి 10వ తరగతికి చెందిన 22 పాఠశాలల నుంచి 24 మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది విజేతలుగా గుర్తించినట్లు కరెస్పాండెంట్ నాసు రాజ్కుమార్ తెలిపారు. గాడి చరణ్య, లావేటీ యుగంధర్, తుంగాన అక్షయ, వాసు క్రిష్, సీహెచ్ శశిధర్ జి. సాహి, ఎస్ జ్యోత్స్నతో పాటు 16 మంది విజేతలుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఆయా విద్యార్థులకు ఎంఈవో జి నరసింహులు బహుమతులను ప్రదానం చేసారు.

భవిత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర -ఆమదాలవలస: పట్టణంలోని భవిత పాఠశాలలో శ్రీనివాస రామాను జన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు పాఠశాల కరస్పాండెంట్ సువ్వారీ మురళీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థి దశలో గణితం అనేది ఒక ముఖ్యమైన భాగంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.సునీత, హెచ్ఎం కే.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా 'పంచాయితీ'ల విభజన వద్దు

వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర -నరసన్నపేట: జిల్లాలో గ్రామ పంచాయితీల పునర్వ్యవస్థీకరణ నిబంధనలకు వ్యతిరేకంగా చేయరాదని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం ఈ విషయమై గ్రీవెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయితీల విభజనపై నిషేధాన్ని ఎత్తివేసి, కొత్త మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. దీని ప్రకారం నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో అలుదు, అంధవరం, దరివాడ, బొద్దాం, మడపాం, వి.ఎన్.పురం వంటి పంచాయితీలను విడగొట్టి, కొత్తగా ఏర్పాటు చేసే క్రమంలో స్థానిక సంస్థల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవటం లేదని ఆరోపించారు.

ప్రస్తుతం కొలువుతీరి ఎన్నికైన పంచాయితీ పాలకవర్గాల తీర్మానం లేకుండా, కేవలం కొంతమంది వ్యక్తులు ఇచ్చే ధరఖాస్తులను ఆధారంగా జిల్లా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయటం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన బాడీ ఆమోదం లేకుండా కొత్త పంచాయితీల ఏర్పాటుకు సిఫార్సులు చేయరాదన్నారు. నిబంధనల ప్రకారం గ్రామ సభలు నిర్వహించి, పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా పంపే ప్రతిపాదనలనలకు అనుమతులు మంజూరు చేయవద్దని, ఈ విషయంలో సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, జలుమూరు ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, వైసిపి నాయకులు, ముద్దాడ బైరాగినాయుడు, కనపల శేఖర్‌రావు, రౌతు శంకరరావు, పుట్టా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలి

ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు

విశాలాంధ్ర-పలాస: బాల్యం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ అన్నారు. సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్బంగా బ్రాహ్మణతర్ల మోడల్ ప్రైమరి స్కూల్ లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి క్విజ్ పోటీలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితరాలకు భవిష్యత్ అని అన్నారు. బాల్యం నుండి చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా విద్యార్థి దశ నుండే సమాయత్తం అవ్వాలి అని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తెలుగుదేశం నాయకులు దువ్వాడ శ్రీహర్ష నాయుడు,స్కూల్ కమిటీ చైర్మన్ మోహనరావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు వడ్డి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

గణిత ఉపాధ్యాయులుకేశవరావుకు సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు, బి.కేశవరావుకు పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. శ్రీనివాస్ రామానుజన్ జయంతి సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో కేశవరావుకు పుష్పగుచ్ఛమందించి, శాలువతో సన్మానం చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల విధ్యార్థులకు రేఖ గణితము, క్షేత్రమితి, బీజ గణితము సూత్రాలతో చిరు నాటికలు ప్రదర్శించారు. అలాగే క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్, గీతాంజలి స్కూల్‌లో

స్థానిక మారుతీనగర్-2వ వీధిలో ఉన్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో సోమవారం శ్రీనివాస్ రామానుజన్ జయంతి సంధర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా విధ్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. అలాగే గీతాంజలి స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ రామానుజన్ భారతదేశానికి చేసిన కృషిని వివరించారు. అలాగే ప్రతీ విధ్యార్థి గణితం పట్ల అవగాహన కల్గి, తమలోని గణిత కోణాలను బయటకు వ్యక్తపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఆర్.శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు, శివప్రసాద్, ప్రిన్సిపాల్, కె.కోటిబాబు, మేనేజ్‌మెంట్ సభ్యులు, మల్లిఖార్జునశాస్త్రి, శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ-టెక్కలి: శ్రీకాకుళం జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జిల్లా జట్టు ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి గోవిందమ్మ పాల్గొని ఆమె చేతుల మీదగా ప్రారంభించారు. ఎంపికలలో నలుమూలల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు హాజరైనట్లు నెట్ బాల్ అధ్యక్షులు ఈ వైకుంఠరావు మరియు కార్యదర్శి బి నారాయణరావు తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఎంపికలు నిర్వహించి పురుషులు, మహిళలు టీం ని మొత్తం 12 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన బృందం 10వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ నెట్బాల్ ఛాంపియన్షిప్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్లు ఈనెల 27వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో రాష్ట్ర పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడాకారులు ఈనెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు నౌపడ ఆర్ఎస్ ట్రైన్ లో ప్రయాణం కానున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. బయలుదేరుతున్న జిల్లా జట్టు వివరాల కోసం 8500007272 సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కే రఘునాథరావు, కేకే రామిరెడ్డి, తిరుపతిరావు, బసవరాజు, జగదీష్, శైలజ, ప్రశాంతి, జానకి, శ్యామల రావు, రమేష్ తదుతరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐతంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్నిఘనంగా నిర్వహించుకున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంపై విద్యార్థుల్లోఆసక్తి పెంపొందించడంతో పాటు పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆయన పేర్కొన్నారు. గణితం విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, ఇంజినీరింగ్, డేటా సైన్స్, కృత్రిమ మేధ వంటి ఆధునిక రంగాలకు మూలాధారమని తెలిపారు. వి శ్రీనివాస రామానుజన్ గణిత రంగానికి అందించిన పరిశోధనలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబ నేపథ్యంతో ప్రారంభమైన రామానుజన్ జీవితం అసాధారణ ప్రతిభకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఎదురైన కష్టాలను తట్టుకొని గణితంపై అపారమైన ప్రేమతో ప్రపంచ గుర్తింపు సాధించిన ఆయన జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు గణితాన్ని కేవలం పాఠ్యాంశంగా కాకుండా జీవన నైపుణ్యంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రత్నమణి, డా. రమణయ్య, డా శాంతికుమార్, మరియు గణిత అధ్యాపకులు గణిత ప్రాముఖ్యత, ఆధునిక సాంకేతిక రంగాల్లో గణిత వినియోగం, పరిశోధన అవకాశాలపై ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన ఉపన్యాసాలు, చర్చా కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి స్పందన పొందాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

బ్యాంకుల చుట్టూ మహిళలు తిరగనవసరం లేదు

యూనియన్ బ్యాంక్ మేనేజర్ చక్రధరరావు

విశాలాంధ్ర-మందస: పంచ సూత్రాలు పాటిస్తున్న ఏ మహిళా స్వయం శక్తి సంఘాలు కూడా రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, అర్హత గల గ్రూపులకు డిజిటల్ ఎం.సి.పి. ప్రకారం బ్యాంక్ సిబ్బంది గ్రామ సంఘానికి వచ్చి పరిశీలించి రుణాలు మంజూరు చేస్తామని మందస యూనియన్ బ్యాంక్ మేనేజర్ చక్రధర్ రావు తెలిపారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసినక్లస్టర్ కోఆర్డినేటర్లు,వి.ఓ.ఎ.ల శిక్షణ మరియు సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎవరైనావారికుటుంబఆదాయాన్నిమెరుగుపరుచుకోవడానికి తీసుకున్న రుణముతో మంచి యాక్టివిటీ యూనిట్ పెట్టదలుచుకుంటే వ్యక్తిగతంగా కూడా సబ్సిడీతో కూడిన రుణాలును కూడా అందిస్తామని తెలిపారు. సేవింగ్ ఖాతాలో ఉన్న నిధులను సంఘం తీర్మానం ప్రకారం ఎప్పుడైనా తీసుకునే అవకాశం ఇస్తామని తెలిపారు. ఏ.పి.ఎం. పైడి కూర్మారావు మాట్లాడుతూ సంఘ సభ్యులుకు నిజంగా పొదుపు నుంచి అప్పు వాడుకునే అవసరం లేకపోతే, కనీసం అధిక వడ్డీకి అదే బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించుకోవాలని సూచించారు. స్వయం సమృద్ధి సాధించాలంటే ప్రతి సంఘం కూడా మొదటగా వారి స్వంత నిధులను సక్రమముగా వినియోగించుకోవాలన్నారు. తరువాత ప్రభుత్వం ఏ విధమైన ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా కేవలం 92 పైసలు తక్కువ వడ్డీకే మంజూరు చేయిస్తున్న శ్రీనిధి రుణాలను వినియోగించుకోవాలని తెలిపారు. షెడ్యూల్ కులాలు తెగలకు సంబంధించి అర్హులంతా ప్రభుత్వం వడ్డీ లేకుండా ఇప్పిస్తున్న ఉన్నతి రుణాలను వినియోగించుకోవాలన్నారు. మన స్వయం శక్తి సంఘాల్లో చదువుకొని పనిచేసే ఆసక్తి ఉన్న చురుకైన మహిళలకు సి.ఆర్ .పి.లు గా నియమించి పనిచేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తున్నందున గ్రామాలలో అందరికీ అవగాహన కల్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ రాము, అకౌంటెంట్లు కళ్యాణి,కృష్ణకుమారితో సహా మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు రవణమ్మ ,శారద, శైలజ తో పాటు అందరూ క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ.లు పాల్గొన్నారు.

గణితాన్ని మరోస్థాయికి తీసుకెళ్లిన మేధావి శ్రీనివాస రామానుజన్

- డా. పైడి.సింధూర

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: గణితాన్ని మరోస్థాయికి తీసుకెళ్లిన మేధావి శ్రీనివాస రామానుజన్ అని, డా. పైడి.సింధూర అన్నారు. స్థానిక మండలవీధి రవీంద్రభారతి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.తినేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన గణిత వేడుకలలో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డా. పైడి.సింధూర పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత మేధస్సుతో ప్రపంచాన్ని ఆకట్టుకున్న శ్రీనివాస రామానుజన్ గణిత మేధస్సును, ఆయన జీవిత విషయాలను తెలుసుకోవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో మెళుకువలతోపాటు, పాఠశాల ఉపాధ్యాయులు అందించిన సూచనలతో ముందుకు వెళ్లాలన్నారు. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని గుర్తుచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.తినేష్ మాట్లాడుతూ ప్రపంచమంతా ఇప్పుడు వినియోగిస్తున్న 1 నుంచి 9 వరకు అంకెలతో పునాదులేసి ఆ తరువాత కొత్తగా సున్నా (0)ను సైతం కనుగొని గణిత ప్రపంచాన్ని ఒక మలుపు తిప్పారని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ అని, తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారన్నారు. అనంతరం గణిత వారోత్సవాలలో భాగముగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యం అందించిన ప్రశంసాపత్రాలను, డా.పైడి.సింధూర చేతుల మీదుగా అందించి, విద్యార్థులందరికీ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ గణిత వారోత్సవాలలో పాఠశాల డిఐ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి టి.రామ్ గోపాల్, ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ, మార్కెటింగ్ చైర్పర్సన్ పొడుగు.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర- సోంపేట:సోంపేట మండలం తాళ్ల భద్ర, రాణిగం గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పలాస ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పనులు జరగనున్న సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రీవెన్స్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీదారుల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను బట్టి అధికారులు స్పందించాలని, గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఈ సందర్భంగా జేసీ ఆదేశించారు. డిఆర్ఓ ఎస్ వి లక్ష్మణ మూర్తి, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, డి ఆర్ డి ఏ పి డి కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల యజమానుల దోపిడీని అరికట్టాలి

రైతు సంఘం నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మందస: రైతుల నుంచి ధాన్యం పంట కొనుగోలు చేస్తున్న దళారులైన వ్యాపారులు మరియు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన రైస్ మిల్లులో మిల్లు యజమానులు రైతులను దోపిడీ చేసి ఆర్థికంగా నష్టానికి గురి చేస్తున్నారని మందస మండలం మహేంద్ర రైతు సంఘం నాయకులు ప్రతినిధులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం మందస తహసిల్దార్ మిస్క శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరేగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతుల నుంచి తేమ శాతం పేరుతో 10 కేజీలు ధాన్యాన్ని అదనంగా వసూళ్లు చేస్తున్నారని ట్రాక్టర్ ధాన్యం బస్తాల లోడింగ్ కు 1300 రూపాయలు ట్రాక్టర్ మామూలు పేరుతో 150 రూపాయలు ఒక బస్తా అన్ లోడింగ్ పేరుతో 20 రూపాయలు రైతుల నుంచి వసూలు చేసి రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య దళారులైన వ్యాపారులు రైస్ మిల్లుల యజమానులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు కొర్ల హేమారావు చౌదరి శిష్టు బాపూజీ దుంపల జానకి రావు కొవ్వూరు కన్నయ్య వీరు కట్ల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు

మహిళలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలపై అవగాహన కల్పించాలని సెర్ప్ ఎపిఎం గొడబ ప్రసాదరావు కోరారు. సోమవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో ఎపిఎం ఆధ్వర్యంలో కమ్యూనిటీ రిసార్సు పర్సన్‌ల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంఘాల కంటే తక్కువ ఉన్న గ్రామ సంఘాల్లో 10 సంఘాలకు ఒక సారి చొప్పున ఇద్దరు ఈ నారీలను ఎంపిక చేశామన్నారు. 25 సంఘాలు లేదా అంతకంటే ఎక్కువ స్వయం సహాయక సంఘాలున్న గ్రామ సంఘాలకు 10 సంఘాలకు ఒక ఈ నారీతో పాటు ఇద్దరు లైవ్‌లీ హుడ్ సిఆర్‌పిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 94 మంది సిసిఆర్‌లు పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నారీ, సిఆర్‌పిల గుర్తింపు ఎంపిక వారి సేవలు వినియోగించుకొనే విధానంపై అవగాహన కల్పించడం, మహిళలకు దగ్గరుండి ఆ లబ్ధిని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడాలని అన్నారు. మహిళలను వ్యాపారువేత్తలుగా తయారు చేయడం, మహిళలు ఆర్థికంగా సామాజికంగా సాధికారిత కొరకు వివిధ కార్యక్రమాలు సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు కోడ సరస్వతి, కోశాధికారి చంద్రకళ, సిసి రేణుక, లీగర్ కోఆర్డినేటర్ కిశోర్‌లు పాల్గొన్నారు.

దుక్కుదున్న కుండా మొక్కజొన్న సాగు

విశాలాంధ్ర-లావేరు:లావేరు మండలంలోని గుమడాం పంచాయతీ వాళ్ళేపేట గ్రామం రైతులు గత మూడు సంవత్సరాలుగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న యాంత్రికరణ పద్ధతి ద్వారా సాగు చేయడం జరుగుతున్నది. మరియు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి తవిటినాయుడు మాట్లాడుతూ ఈ డబల్ వీల్ మార్కర్ ద్వారా మొక్కజొన్న సాగు తక్కువ ఖర్చుతో దిగుబడి సాధించవచ్చునని మరియు కూలీల కొరత కూడా తగ్గించవచ్చునని, పది రోజులు ముందుగానే పంట చేతికి పొందుతుందని, ఇంకా 5000 వరకు ఖర్చులు తగ్గుతూ రెండు తడుల నీటిని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు వైశ్యరాజుల వెంకన్న,పలువురు రైతులుపాల్గొనన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర-నందిగాం:మండలం పెద్దతామరాపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని హైమావతి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజ జయంతిని పురష్కరించుకొని సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన నెంబరు 1729 ఆకారంలో విద్యార్థులు కూర్చోవడం చూడ ముచ్చటగా ఉంది.

శ్రీనివాస రామానుజన్ గొప్ప భారతీయ గణిత శాస్త్రవేత్త

విశాలాంధ్ర-మందస: గణితంలో అధికారిక శిక్షణ లేనప్పటికీ సంఖ్యా సిద్ధాంతం, గణిత విశ్లేషణ, అనంత శ్రేణులు వంటి రంగాలలో అద్భుతమైన కృషి శ్రీనివాస రామానుజన్ చేశారని, ఆయన గొప్ప భారతీయ గణిత శాస్త్రవేత్త అని మందస మండలం మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల అంబుగాం ప్రధానోపాధ్యాయులు కాసం శ్రీనివాసరావు అన్నారు.సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో రామానుజన్ జన్మదినాన్ని విద్యార్థులు నడుమ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ఏర్పడ్డ రామానుజన్ సంఖ్య 1729 ఆకృతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు, జి సాయమ్మ మాట్లాడుతూ స్వయం బోధకుడైన రామానుజన్ చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ చూపించి, 3000 పైగా సిద్ధాంతాలను కనుగొన్నారని, వాటిలో చాలావరకు తరువాత నిరూపించబడ్డాయని, వీరిని "అనంతాన్ని ఎరిగిన మనిషి" అని కూడా పిలుస్తారని అన్నారు. గణితంపై అభిరుచి పెంచుకొని భావిభారత గణిత మేధావులుగా తయారవ్వాలని విద్యార్థులను సూచించారు.

పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో 37 వినతలు స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి అని, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే పిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా పిర్యాదులు కు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను అదనపు ఎస్పీ (క్రైమ్) పి.శ్రీనివాసరావు ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో అదనపు ఎస్పీ 37 మంది, పిర్యాదు దారులు నుంచి వినతలు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. వృద్దులు, వికలాంగుల అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా,తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్పి పి.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

రక్తదాతకు అభినందన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సకాలంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలకు చలించి రక్తదానం చేసే వారి సంఖ్య పెరుగుతుంది. ఆ క్రమంలో ఎక్కడ రక్తదాన శిబిరం ఏ సంస్థ ఏర్పాటు చేసిన తన వంతు రక్తాన్ని దానం చేస్తున్న పాతిర్ల గిరిబాబు పలువురి ప్రశంశలు అందుకుంటున్నారు. మండలంలో మండపల్లి పంచాయితీకి చెందిన గిరిబాబు సేవలను గుర్తించిన లయన్స్ సంస్థ అతన్ని సత్కరించింది. ఈ నేపధ్యంలో సోమవారం అంగన్వాడీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అతన్ని అభినందించారు. తాను ఆరోగ్యంగా ఉండి పలువురి ఆరోగ్య పరిస్థితులు మెరుపర్చడంలో తన వంతు సహాయం చేస్తున్న గిరిబాబు సేవలను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో పాతిర్ల చంద్రశేఖర్, కాళ్ల గోపీ, బెహరా, కరగాన కృష్ణ, దక్కత ఢిల్లీ రావు, దక్కత కామేష్,లోపింటి పద్మనాభం, ఆశి లీలారాణి, పేదిని బాబ్జి, కొండా శంకర్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వాసుపత్రికి జనరేటర్ సౌకర్యం



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ అంతరాయం కల్గినప్పుడు ఎదురవుతున్న సమస్యలను ప్రధాన వైద్యులు పాతిర్ల దేవేంద్ర జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళడంతో జనరేటర్ ఏర్పాటు చేసారు. గత నెలలో మొంథా తుఫాన్ సమయంలో వి.ఎస్.హెచ్ కమిషనర్ చక్రధర్ రావు ఆసుపత్రిని సందర్శించిన సమయంలో అతనికి స్థానిక సమస్యలను వైద్యులు వివరించారు. జనరేటర్ లేకపోవడంతో గత రెండేళ్ళుగా కల్గుతున్న అసౌకర్యాన్ని తెలుసుకున్న జిల్లా అధికారులు జనరేటర్ సౌకర్యాన్ని కల్గించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జిల్లా కలెక్టర్, డి.సి.హెచ్ కళ్యాణ బాబులకు స్థానిక ప్రజల తరపున ఆసుపత్రి సూపరింటెండెంట్ ధన్యవాదాలు తెలిపారు. స్థానికులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని, జనరేటర్ ఏర్పాటుతో ప్రధానంగా దయాలసిస్ యూనిట్, ప్రసవాల సేవలకు అంతరాయం లేకుండా ఉంటుందని అన్నారు.

25న టాలెంట్ పరీక్షలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలంలో గరుడభద్ర శ్రీ గాయిత్రి విద్యాలయంలో ఈ నెల 25వ తేదీన టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ అర్జున్ చక్రవర్తి తెలిపారు. మల్టీపుల్ చాయిస్ విధానంలో ఈ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, 10వ తరగతి విద్యార్థులు అందరు హాజరుకావాలని కోరారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 5వేలు, ద్వితీయ బహుమతిగా 3వేలు, తృతీయ బహుమతిగా 2వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు.

జగన్నాథ స్వామి ఆలయ భూములను సంరక్షించాలి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కొజ్జిరియా పంచాయితీ పరిధిలో శ్రీ జగన్నాథ స్వామి ఆలయం భూములను సంరక్షించాలని కోరుతూ జనసేన పంచాయతీ అధ్యక్షులు పనపాన లింగరాజు, కూటమి నాయకులు,గ్రామస్తులు సోమవారం కవిటి తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్లో తహసిల్దార్ మురళీమోహన రావు, ఎంపీడీవో ఎల్ త్రినాథ్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జగన్నాథ స్వామి ఆలయంకు ఎండోమెంట్ రికార్డ్స్ ప్రకారం 32 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిలో గల ఎల్ పి ఎం 1682,1956,1957 లలో 2.8 ఎకరాలు భూమిని సర్వే చేసి ఆలయ భూముల హద్దులు నిర్ధారించాలని కోరారు. 2.8 ఎకరాలలో కేవలం 1.75 ఎకరాల భూమి మాత్రమే ఆలయం పేరు మీద ఎండోమెంట్ రికార్డ్లో ఉందని,మిగతా 1.05 ఎకరాల భూమి ఆ స్వామి పేరు మీద లేకుండా రైతులు ఇతర వ్యక్తుల పేర్లు పైన ఉన్నాయని కావున స్వామి వారి భూమిని పూర్తిగా సర్వే చేసి హద్దులు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వాడ గణపతి, కూటమి నాయకులు, గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో సోమవారం గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకుడు ఎల్. వెంకటరమణ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. మొదట రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామానుజన్ నెంబరుగా ప్రసిద్ధికెక్కిన 1729 యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సతీష్ కుమార్, మ్యాథ్స్ ఇన్చార్జ్ సి నాగేశ్వరరావు, డాక్టర్ ఎస్ లక్ష్మణరావు, వై.రమేష్, సిహెచ్ రాంబాబు,నూక రమణమూర్తి, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సింగపల్లి సేవ సంఘం ఆధ్వర్యంలో మాథ్స్ టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోనీ నరసింగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నరసింగపల్లి సేవా సంఘం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టెక్కలి మండల విద్యాశాఖాధికారులు డి.తులసీరావు, డి.చిన్నారావు హాజరయ్యారు. ఈ పరీక్షలో మొదటిస్థానం మూల యోషిత్ సాయి (ఎంపీపీ ఎస్ రాళ్ళ పేట)5,000/-, ద్వితియ స్థానం కవిటి మణి బాబు (నర్సింగపల్లి)3,000/- ,తృతియ స్థానం బెండి మార్కండేయ (ఎంపీపీఎస్ టెక్కలి వంశధార)2,000/-,నాల్గో స్థానం కసిబెండి యశస్విని (పెద్దసాన)1500/-,5వ స్థానం బంజీరు మోబేజ్ (ఆంజనేయపురం)1,000/-, 6వ స్థానం బెహర రన్విత (ఆంజనేయపురం)900/-, 7వ స్థానం నెయ్యిల జశ్వంత్ (తిర్లంగి)800/-, 8వ స్థానం బెజ్జి లవకుమార్ (గోపినాధపురం) 700/-, 9వ స్థానం వడ్డి.ఢిల్లేశ్వరి (రావివలస)600/-, 10వ స్థానం బమ్మిడి కుమార మహిధర్ (బంజీరుపేట)500/- క్యాష్ ప్రైజ్ తో పాటు,మెమెంటో, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థి యొక్క టీచర్ కి దుశ్శాలువతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో నరసింగపల్లి సేవ సంఘం అధ్యక్షులు ఎన్ని షణ్ముఖ రావు, మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖ రావు, రౌతు బాలరాజు, బృందావతి,రట్టి ఆదినారాయణ,పొట్నూరు సూర్యనారాయణ,సేవా సంఘం సభ్యులు కొండవీటి అచ్చుతరావు, ఇప్పిలి గణపతి రావు, కొండవీటి శ్రీను, పంట్ల సోమేశ్వర రావు, బొల్ల వానయ్య, తోట ఆనంద్ రావు, దారపు ధర్మరావు, దారపు పాపారావు,పెదరట్టి మణి, ఎన్ని తెజేశ్వర రావు, మద్దిలి లక్ష్మణ్ రావు మరియు గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బే ఖాతార్గ్రీవెన్స్ కు అధికారులు గైర్హాజర్

విశాలాంధ్ర-మందస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం మందస మండలంలో సక్రమంగా జరగడం లేదు. ప్రజాసమస్యలు ఆయా శాఖలకు సంబంధించి పరిష్కారం కావడం లేదని ప్రజలు అంటున్నారు ఇక్కడ గ్రీవెన్స్ సక్రమంగా అమలు కాని పరిస్థితులు నెలకొనడం పట్ల చర్చనీయాంసమవుతుంది ప్రభుత్వ పాలన నీరుగారిపోతుంది మందస తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న గ్రీవెన్సుకు పలు శాఖల అధికారులు పూర్తిగా రావడం లేదు నెలలు తరబడి గ్రీవెన్సుకు హాజరుకాని పలు శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారం రోజుల కిందట సమాధానాలు కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి లేఖలు పంపారు ఈ లేఖలకు గ్రీవెన్స్ కు హాజరు కాని అధికారులు సమాధానాలు రాతపూర్వకంగా అందెవ్వలేదు సరి కదా ఈరోజు సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు కలెక్టర్ నిర్వహించే వీడియో కానారేన్సుకు కూడా హాజరు కాలేదు దీంతో కలెక్టర్ ఆదేశాలు కూడా ఈ మండలంలోని అధికారులు పట్టించుకోవడం లేదనేది గ్రీవెన్స్ కార్యక్రమమే ఉదాహరణగా చెప్పుకోవచ్చునని ప్రజలు అంటున్నారు కాగా సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో తహసిల్దార్ మిస్కా శ్రీకాంత్ రైతుల నుంచి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటరమణ వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు వెలుగు ఏపిఎం పైడి కూర్మారావు అంగన్వాడి సూపర్వైజర్ రామలక్ష్మి పాల్గొన్నారు మిగతా శాఖల కు చెందిన అధికారులు ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరు కాలేదు గ్రీవెన్స్ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో గ్రీవెన్స్ కార్యక్రమం నీరు గారిపోతుంది.

పాత్రికేయ వృత్తి
కత్తి మీద సాములాంటిది

- సామాజిక స్పృహ కలిగిన వార్తలు రాయాలి
- నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - ఆమదాలవలస: పాత్రికే వృత్తి కత్తి మీద సాములా తయారైందని కరవ మంటే కప్పకి కోపం.. విడవమంటే పాముకి కోపం ఇలా తయారయిందని పలువురు జర్నలిస్టు అభిప్రా యపడ్డారు. అక్కులపేట సమీపంలోని జగ్గు నాయుడు తోట వద్ద ఆదివారం పాత్రికేయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీడబ్ల్యూజే నాయకులు నల్లి ధర్మారావు, ఎన్.ఈశ్వరరావు బెండి నర్సింగరావుతోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు అధ్యక్షతన సమావేశం

నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని సజీవంగా నిలబెట్టే ప్రక్రియలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జర్నలిస్టులు నిత్య శ్రామికు లని శ్రమ తెలియని వారిని కొనియాడారు. సమాజ హితం కోరే వార్తలు రాస్తే గుర్తింపు లభిస్తుందని చెప్పారు. జిల్లాలో ఆమదాలవలస నియోజకవర్గ రాజకీయాలకు, జర్నలిస్టులకు ప్రత్యేక పాత్ర ఉందని సోదాహరణంగా చెప్పారు. ఆమదాలవలస నియోజ కవర్గానికి విలువైన చరిత్ర ఉందని అన్నారు. సంగ మయ్య కొండ, దంతపురం, దన్నానపేట వంటి చారి త్రక ప్రదేశాలు ఎంతో గౌరవ కలిగించేవి అన్నారు. రాజకీయం గా, ఆరుసార్లు ఈ ఎంపీగా ఎన్నికైన బొడ్డేపల్లి రాజగోపాల రావు, నారాయణపురం ప్రా జెక్టు కోసం పదవిని త్యాగం చేసిన తమ్మినేని పాపా రావు వంటి వారు ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని అన్నారు. త్యాగాలు చేసిన వారిని గుర్తు చేసే బాధ్యత జర్నలిస్టులకు ఉందన్నారు. తెలుగు వాడుక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు ఈ నియోజకవర్గంలోనే, సరుబుజ్జిలి మండలంలో జన్మిం చారని, మహాత్మా గాంధీ తొలిసారిగా దూసి రైల్వే స్టేషన్ లో అడుగు మోపారని గుర్తు చేశారు. మూడు మతాల సంగమ స్థలం సంగమయ్య కొండ, ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రం దంతపురం ఈ నియోజకవర్గంలోనే ఉన్నా యన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తలు రాసే వారే కాదని, చరిత్ర నమోదు చేసే వారిని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.రమణరావు మాట్లాడుతూ విలు వలతో కూడిన జర్నలిజం చేయాలన్నారు. పాత్రికేయ వృత్తి సవాళ్లతో కూడుకున్నది అన్నారు. జర్నలిజం లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని సోషల్ మీడియా ప్రవేశం తో ఎన్నో మార్పులు వచ్చాయన్నా రు. పాత్రికేయులందరం కలిసికట్టుగా ఉందామని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు బెండి నర్సింగరావు ఎన్.ఈశ్వరరావు టీ. ధనుంజయరావు జి. రామచంద్రరావు పైడి రాము తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో బూర్జ సరుబుజ్జిలి ఆమదాలవలస పాత్రికేయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక...

ఆమదాలవలస ప్రింట్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గురుగుబెల్లి రమణారావు, ఉపాధ్యక్షునిగా తాండ్ర అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా అన్నెపు మోహ నరావు, కోశాధికారిగా లక్కోజి దుర్గారావు, సంయుక్త కార్యదర్శిగా ఐ న్యూస్ వాసుదేవరావు, గౌరవ అధ్యక్షునిగా గురుగుబెల్లి ప్రసాదరావు ఎన్నుకున్నారు. వీరుతో పాటు మరో ఆరుగురు కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సాంస్కృతిక పోరాట యోధుడు
కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి..

56వ వర్ధంతి సభలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-పలాస: సాంస్కృతిక పోరాట యోధుడు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి అని, ఆయన తన రచనలతోనే సమాజాన్ని జాగృతం చేశారని పలువురు వక్తలు అన్నారు. సోమవారం పలాస మండలం బొడ్డపాడు గ్రామం

అమరవీరుల స్మారక మందిరంలో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి 56 వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆట పాటలతో ఘనంగా జెండాను నిరంజన్ సాహు, పోతనపల్లి మల్లేశ్వర రావులు ఆవిష్కరణ చేసారు.అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. సభకు రాష్ట్రం నలుమూలలు నుండి సాంస్కృతిక బృందాలు పాల్గొని తమ ఆటపాటలతో ప్రజలకు ఉల్లాస పరిచి చైతన్య పరిచారు.కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి తను వ్రాసిన ప్రతి పాట విశ్వం ఉన్నంత వరకు శాశ్వతమని ,ఒక్క చేతితో పెన్ను,మరో చేతితో గన్ పట్టి రాష్ట్ర నలుమూలు తిరిగి ఉగ్రూతలూగించిన మహా కళాకారుడు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి అని కొనియాడారు.కళ.. కళ కోసం కాదు,కళ బ్రతుకులు మార్చాలంటూ,ప్రజలను చైతన్య పరిచే కళయే నిజమైన కళలనీ పీడిత ప్రజల కోసం పోరాడి ఒరిగిన నాయకులు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి అని అన్నారు. ఈసభకు ప్రజాకళా మండలి రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొర్రాయి నీలకంఠం, రాష్ట్ర నలుమాలనుండి విఛేసేన అరసవల్లి క్రిష? ,సిపిఐ యంయల్ లిబరేషన్ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కామ్రేడ్ పోతనపల్లి కుసుమ,జిల్లా కార్యదర్శికామ్రేడ్ తామాడ సన్యాసిరావు, ప్రజాకళామండలి అధ్యక్షులు కామ్రేడ్ కోటి లతో పాటు ప్రజాస్వామిక వాదులంతా వేదికని అలంకరించి కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి జీవిత చరితను ప్రస్తుత రాజకీయలను జోడించి భవిష్యత్ కార్యాచరణ చేసుకొని ఫాసిస్టు ప్రభుత్వ విదానాలను త్రిప్పి కొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. అలాగే కార్యక్రమాన్ని గత నెల రోజుల నుండి తన భుజాన వేసుకొని ,వెనుక నుండి నడిపించిన కామ్రేడ్ పోతనపల్లి అరుణమ్మకు ,కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన బొడ్డపాడు,ప్రజలకు సభాఅద్యక్షులు నీలకంఠం లకు విప్లవాభి వందనాలు తెలియజేసారు. అనంతపురం నుండి విచ్చేసిన ప్రకాశం జిల్లా కార్యదర్శి చింతాడ కృష?మూర్తి కుల నిర్మూలన పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్ట్ర కృష?య్య డీటీఎఫ్ నాయకులు ధర్మరరావు మాస్టారు,పుచ్చ దుర్యోధన ప్రజా కళామండలి చంద్రన్న కళా బృందం, రంగం కళా భృందం కోనారి సూదన్ , ఉదయ్ బాస్కర్ కళా బృందం,మరియు జన సాస్కృతిక కళా మండలి (జెయస్ఎమ్) ల కళాబృందాలతో గాలాపన చేసారు.ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొని సభను విజయవంతం చేసారు.

క్రమశిక్షణ, శారీరక దృఢత్వంతోపాటు
సాంకేతిక నైపుణ్యానికి ప్రాధాన్యం

- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పోలీసు కానిస్టేబుల్ శిక్షణ సమయంలో క్రమశిక్షణ, నిబద్ధత, శారీరక దృఢత్వంతో పాటు సాంకేతిక నైపుణ్యం, ప్రజల పట్ల సేవాభావమే అత్యంత ముఖ్యమని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (తండే వలస)లో నూతనంగా పోలీస్ కానిస్టేబుల్లుగా ఎంపికైన స్టైపెండియరీ క్యాడెట్ ట్రెయినీ పోలీస్ కానిస్టేబుల్స్ (ఎస్‌సీటీపీసీ)గా రాజమండ్రి, కృష్ణా జిల్లాలకు చెందిన 145 మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి, చివరగా శాంతికి ప్రతీకగా పావురాలను నింగిలోకి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శిక్షణ సమయంలో చట్టాలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని ట్రెయినీలకు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ కాలాన్ని అత్యంత విలువైనదిగా భావించాలన్నారు. పోలీస్ ఉద్యోగం గౌరవప్రదమైన బాధ్యత అని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు అంకితమైన సేవా వృత్తి అని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న ట్రెయినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, ధైర్యం వంటి లక్షణాలను జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో పోలీస్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే ప్రతి పోలీస్ సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజల విశ్వాసమే పోలీస్ విభాగానికి మూలస్తంభమని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని స్పష్టం చేశారు.పోలీస్ ఉద్యోగం గౌరవప్రదమైనదే కాకుండా సవాళ్లతో కూడుకున్నదని, పని ఒత్తిడి మధ్యన కూడా చట్టబద్ధత, నైతిక విలువలు, మానవత్వాన్ని ఎప్పటికీ వదలకూడదని హితవు పలికారు. ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజల దృష్టిలో నమ్మకమైన రక్షకుడిగా నిలవాలని, పోలీస్ యూనిఫాం గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు. అదనపు ఎస్పీ (ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్) కె.వి. రమణ మాట్లాడుతూ శిక్షణ సమయంలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, చట్టాలపై అవగాహన, ప్రజల పట్ల సానుభూతి, వ్యక్తిగత అభివృద్ధి, యోగ, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరమని అన్నారు. సైబర్ నేరాలు ప్రస్తుత సమాజంలో పెద్ద సవాలుగా మారాయని, సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు తగిన శిక్షణ పొందాలని సూచించారు. క్రిమినల్ లా, ప్రత్యేక చట్టాలు, ఆయుధాల వినియోగం, డ్రిల్, పరేడ్, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన, విపత్తుల నిర్వహణ, ప్రజలతో మైత్రీ సంబంధాలు వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడుతుందని తెలిపారు. ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్, మెడికల్ సెంటర్ అందుబాటులో ఉన్నాయని, ఇతర మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ (క్రైమ్) పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ తొమ్మిది నెలల శిక్షణ కాలాన్ని క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకొని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సి.హెచ్. వివేకానంద, శేషాద్రి, గోవిందరావు, ఏవో సి.హెచ్. గోపీనాథ్, సీఐలు,ఇతర పోలీస్ అధికారులు,యూనిట్ మెడికల్ అధికారి, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ ఆదేశాలనుసారం నేడు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల పైగా నూతన పోలీస్ కానిస్టేబుల్స్‌కు తొమ్మిది నెలల బేసిక్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, తెలిపారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో రాజమండ్రి, కృష్ణా జిల్లాలకు చెందిన 145 మంది కానిస్టేబుల్ కు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ శిక్షణ కాలంలో ఔట్‌డోర ఇన్‌డోర్ విధానంలో వివిధ అంశాలపై సంపూర్ణ స్థాయిలో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది పోలీస్ శిక్షణలో సాంకేతిక నైపుణ్యాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడం, కంప్యూటర్ స్కిల్స్, ఆధునిక పోలీసింగ్ విధానాలపై ప్రత్యేకంగా సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ నియామక ప్రక్రియను చేపట్టిందని, ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర డీజీపీకి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ మహతి క్విజ్ పోటీల్లో ఇన్నేసుపేటకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మండలంలో టి.బరంపురం ప్రాథమిక పాఠశాలలో శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన క్విజ్ పోటీల్లో మండలంలో 23 పాఠశాలల నుండి విద్యార్థి బృంధాలు పాల్గొనగా ఇన్నీసుపేట పాఠశాల బృంధం ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఐదు రౌండ్లలో విద్యార్థులు ఉత్సాహంగా పోటీ పడ్డారు. తరువాత వరుస స్థానాల్లో డొంకూరు, బలరాంపురం పాఠశాల బృంధాలు నిలిచాయి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోళ్ల ధనలక్ష్మి, శ్రావణిల ఆధ్వర్యంలో పోటీలను అధ్యాపకులు కె.స్వాతి, ఎస్.మీనాక్షి, బి.రాజేశ్వరి, ఆర్.జయలక్ష్మి, రోషిని, ముభినాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్పీపి బోర పుష్ప మాట్లాడుతు విద్యార్థులు సమకాలిన అంశాలపై దృష్టి సారించి నిరంతర సాధన చేయడం ద్వారా తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకోవచ్చని అన్నారు. మండల విద్యాశాఖాధికారులు కె.అప్పారావు, ఎస్. విశ్వనాధంలు మాట్లాడుతు ప్రతి రోజు దినపత్రికలను చదివే అలవాటు చేసుకోవడం ఉత్తమ మార్గమని, విద్యార్థులు అవసరం మేరకు తప్పితే అతిగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను వినియోగించరాదని హితవు పలికారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే ప్రయత్నాలు చేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. విజేతలకు అతిధుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంశా పత్రాలను అందజేసారు. పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు పెదిని బాబ్జి, పంచాయతీ సర్పంచ్ కారింగి త్రినాథ్, శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ అధ్యక్షులు రంగాల జానకి రామ్, వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయ, ప్రచార కార్యదర్శి చలపరాయి వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య, కోశాధికారి కొప్పల హేమంత్‌తో పాటు బచ్చు దేవేందర్, బోర రామారావు, కొత్త లావణ్య, ఎస్.ఎం.సి చైర్మన్ దూపాన రాజేశ్వరి, వైస్ చైర్మన్ మమత, దూపాన సత్యవతి, కొయ్య నిరోషా, రాధా, పంది రోజా తదితరులు పాల్గొన్నారు.